తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



## ఐ.టి.ఐ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఐ. టి. ఐ డిండిలో కోప, డ్రాట్స్ మెన్ సివిల్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, స్టెనోగ్రఫీ (ఇంగ్లిష్, వెల్డర్ ట్రేడ్ల యందు మూడవ విడత మిగిలిన సీట్ల భర్తీ కొరకు పదవ, ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన వారు అడ్మిషన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అక్టోబర్ 17వ తేదీ లోపు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ బయ్య మల్లయ్య గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసినవారు కళాశాలలో మరోసారి ఆప్షన్ ఇచ్చుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

**17 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి**

**కోదాడ టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త** సూర్యాపేట జిల్లాలోని ఐదు ప్రైవేట్ ఐటిఐ కళాశాలల్లో 3వ విడత అడ్మిషన్ల కొరకు ఈ నెల 13 నుండి 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఐటిఐల కన్వీనర్ ఎం. గోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండవ విడతలో ధరఖాస్తు చేయని విద్యార్థులు, ఇంతకు ముందు ధరఖాస్తు చేసి సీట్లు రాని వారు కూడా మళ్లీ ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## కట్టుకున్న భర్తే భార్యను కడ తేర్చాడు

**మునుగోడు రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** కట్టుకున్న భర్త భార్య తలపై తీవ్ర గాయాలు చేసి చంపిన సంఘటన మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం రావిగూడెం గ్రామానికి చెందిన గుర్రం లింగయ్య, లింగమ్మ కుమారుడు గుర్రం హరికృష్ణకు చిన ్నకాపర్తి గ్రామానికి చెందిన ఎల్లయ్య, లక్ష్మమ్మ కుమార్తె చందనను(26) ఇచ్చి 2016లో ఇచ్చి వివాహం జరిపారు. దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక పాప ఉన్నది. వీరి దంపతుల మధ్య గత రెండు నెలలుగా గొడవలు జరుగుతున్నాయని అధిక కట్నం తేవాలని వేధింపులకు గురి చేసే వాడని మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు బంధువులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి, మృతురాలికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. నిందితుడికి శిక్షపడేలా చూస్తానని హామీ ఇవ్వడంతో తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు.

# అక్టోబర్ 16న గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి



నల్గొండ, అక్టోబర్ -13, ప్రభాతవార్త: అక్టోబర్ 16న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు పరీక్ష రాయు సందర్భంలో పాటించవలసిన నియమ, నిబంధనల విషయమై కలెక్టర్ పలు సూచనలను చేశారు.జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో 16084 మంది పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే జిల్లా కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నంబర్ 18004251442 కు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ లను ఇప్పటివరకు డౌన్లోడ్ చేసుకోని వారు వెబ్సైట్ నుండి వెంటనే డౌన్లోడ్ చేసుకోవాలని, బయో మెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 8-30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, 10-15 ల తర్వాత పరీక్షా కేంద్రంలో అనుమతి ఉండదని తెలిపారుహాల్ టికెట్ తో పాటు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్, ప్రభుత్వ గుర్తింపు కార్డ్(పాన్ కార్డు ,ఓటర్ కార్డ్, ఆధార్ కార్డ్ ,డ్రైవింగ్ లైసెన్స్ పాస్ పోర్ట్....) తీసుకొని రావాలని సూచించారు.హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా ప్రింట్ కాని అభ్యర్థులు గెజిటెడ్ అధికారితో నిర్ణీత ప్రోఫార్మలో ధృవీకరించి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలో రైటింగ్ ప్యాడ్ లు, మొబైల్ ఫోన్, క్యాలుకులేటర్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లకు అనుమతి ఉండదని, అభ్యర్థులు తీసుకొని రాకుండా ఉండాలని, పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలి, షూ ధరించి రావద్దనీ సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ నెంబర్, ఓఎంఆర్ జవాబు పత్రంలో బుక్ లెట్ నెంబర్, వెన్యూ కోడ్ సరిగ్గా పరీక్షించుకోవాలని, తప్పులు ఉంటే వీఓఖీ షిట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు. ఓఎంఆర్ జవాబు పత్రంపై వైటనర్/చాక్ పవర్/బ్లేడ్/ఎరేజర్ ఉపయోగించడం నిషేధమని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులెవరు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లడానికి అనుమతించబడరని సూచించారు.

## బాలల సంరక్షణ అందరి బాధ్యత

**జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి**



**సూర్యాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల సంరక్షణ కేంద్రాన్ని గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు పలు పథకాలు ప్రవేశ పెడుతూ వారి సంరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పిల్లల సంరక్షణ బాలల హక్కులు కాపాడుట కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ పారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ సముదాయంలో పనిచేసే ఉద్యోగినులు పిల్లల సంరక్షణ పిల్లల ఎదుగుదల మరియు అభివృద్ధి ప్రేరణ కోసం బాలల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు ఈ సంరక్షణ కేంద్రంలో సేవలు పొందవచ్చని, జిల్లా కలెక్టరేట్లో పనిచేసే ఉద్యోగులందరూ ఈ బాలల సంరక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆర్ డి ఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి, సిడిపివోలు శ్రీజ, విజయ చంద్రిక, జిల్లా కార్యాలయ సూపరిండెంట్ హుస్సేన, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు మాజీ ఎమ్మెల్యే వేముల ఘన నివాళి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఏర్పుల బక్క ముత్యు(70) ఎలికట్టె గ్రామానికి చెందిన ఉయ్యాల ఎల్లప్ప(80) అనారోగ్యంతో తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన గోపగోని రవి(47) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం గురువారం ఆయా గ్రామాల్లో మృతదేహాలను వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, సర్పంచ్‌లు మ ద్రి జలంధర్‌రెడ్డి, జనగాం రవీందర్, నాయకులు బట్టు అయిలేష్, ఎదులపూరి కృష్ణ, పామనుగుళ్ల బుచ్చిరాములు, చింతకింది తిరుమలయ్య, ఏర్పుల తిరుమలయ్య, తెల్సూరి సైదులు, నూతి వెంకటేశం, ఆవుల జానయ్య, నీలకంఠం నరేష్, కొండకింది వెంకటరెడ్డి, కాటం వెంకన్న, బత్తుల శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా హరిచంద్ర నాయక్

**కోదాడ టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా బి. హరిచంద్ర నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. గురువారం స్థానిక ఎంఎస్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి జిల్లా వ్యాప్తంగా అందరినీ కలుపుకుపోయి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాణోతు లక్ష్మీభాయి, దరావత్ బోయ్, గుగులోతు భిక్షం, పాండునాయక్, బాణోతు నాగునాయక్, బానోతు సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**అనంతగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**





మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలోని గ్రామపంచాయితీ ఆవరణలో గురువారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌బిఐ నుండి రాకేష్ పవర్, జ్యోష్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, రూపీ కార్డు వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెల్లూరి లీలావతి బాబూరావు, సిఎఫ్‌ఎల్ కోఆర్డినేటర్ చింతకుంట్ల సతీష్, ఫీల్డ్ ఇన్విజిలేటర్ చిలుముల అశోక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్‌ల లబ్ధిదారుల ఎంపిక

**కోదాడ రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని 1, 4, 7, 10, 13, 16, 19, 22, 25, 27, 30, 33 వార్డులలో గురువారం ఏర్పాటు చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వార్డు సభలకు మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద వారి సొంత ఇంటి కలను నిజం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక మంది పేదరికంలో ఉండి సొంత ఇల్లు లేకుండా జీవిస్తున్నారని, వారందరి సొంతింటి కలను నిజం చేసేలా మంచి నాణ్యతా ప్రమాణాలతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి అర్హులకు అందించడానికి ధరఖాస్తులు స్వీకరించి వివిధ దశల్లో సర్వేలు నిర్వహించి వార్డు సభల ఆధారంగా పూర్తి పారదర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నిర్మించిన ఇండ్ల సంఖ్య కంటే అర్హుల జాబితా అధికంగా ఉన్నందున ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ డ్రా పద్ధతి ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయబడుతుందని, అందులో ప్రభుత్వ మార్గదర్శకాల రోస్టర్ పాయింట్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, బీసీ, ఓసీలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, ఆర్‌వో విజయేందర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ రంగాచారి, మున్సిపల్ అధికారులు, లబ్ధిదారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జీవామృతం తయారీపై అవగాహన

**అనంతగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలోని రాధాకృష్ణ వ్యవసాయ పొలంలో గురువారం మండల వ్యవసాయాధికారులు జీవామృతం, పలు రకాల కషాయాల తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ ప్రచాకర్త మొలుగూరి గోపి మాట్లాడుతూ జీవామృతంతో భూసారం పెరుగుతుందని, పంటల సాగులో జీవామృతం ఉపయోగిస్తే భూసారం పెరుగుతుందని, పంటలపై పిచికారీ చేస్తే తెగుళ్లను కూడా నివారించవచ్చని తెలిపారు. జీవామృతం తయారీకి కావాల్సిన పదార్థాలను, తయారు చేసే విధానాలను వివరించారు. జీవామృతాన్ని అన్ని పంటల్లో వినియోగించవచ్చని, ప్రతి 15 రోజులకొకసారి సాగు నీటితో పాటుగా వాడాలని సూచించారు. జీవామృతాన్ని భూమిలో పోసిన వెంటనే 10-15 అడుగుల లోతులో ఉన్న వానపాములు చైతన్యవంతమై చురుగ్గా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అచ్చాలును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వేముల

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండలంలోని తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ పామనుగుళ్ల అచ్చాలుగౌడ్ సతీమణి, మహిళా సంఘం అధ్యక్షురాలు పామనుగుళ్ల జయమ్మ ఈ నెల 3న అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం గ్రామంలోని జయమ్మ నివాసానికి వచ్చి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మృతురాలి భర్త అచ్చాలుగౌడ్‌ను పరామర్శించి అధైర్యపడవద్దని మనోధైర్యాన్ని కల్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు బట్టు అయిలేష్, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిలిపివేసిన ఫించన్లను చెల్లించాలి

**నడిగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఫించన్లు మంజూరు చేసి గుర్తింపు కార్డులను జారీ చేసి తిరిగి నిలిపివేసిన ఫించన్లను చెల్లించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత నెల రోజుల క్రితం ఫించన్లు మంజూరు చేసి పలు కారణాలకు సాకుగా చూపుతూ కొందరి ఫించన్లను నిలిపివేయడం సరైంది కాదన్నారు. వృద్ధులు, వికలాంగులు ఎంతో నష్టపోయారన్నారు. ఒక నెల ఫించన్ చెల్లించి రెండవ నెల నిలిపివేశారన్నారు. 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా ఫించన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ధరఖాస్తులు చేసుకోగా ఫించన్లు మంజూరయ్యాయన్నారు. తిరిగి కొంత మంది లబ్ధిదారులకు ఫించన్లు ఇవ్వకుండా నిలిపివేయడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి ఫించన్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## విధుల్లో చేరిన విఆర్‌ఎలు

**మునగాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



గత 80 రోజులుగా సమ్మె చేస్తున్న విఆర్‌ఎలు ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో విధుల్లోకి వెళ్లారు. గురువారం మండల తహసీల్దార్‌కు విఆర్‌ఎల జెఎసి తరపున వినతిపత్రం అందజేసి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షుడు గట్టు ఉపేందర్‌రావు, వెంకన్న. ఆదిత్య, లక్ష్మీనారాయణ, భిక్షం, జానీ, నరసయ్య, నరేష్, విజయలక్ష్మి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేర్చుకోవాలని విఆర్‌ఎల వినతి

**మర్రిగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



విఆర్‌ఎల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి సమ్మెను విరమిపంజేసిన నేపథ్యంలో గురువారం మండలంలోని విఆర్‌ఎలు విధుల్లో చేర్చుకోవాలని తహసీల్దార్‌కు విన్నవించారు. 80 రోజుల పాటు సమస్యల పరిష్కారంలో భాగంగా సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలు మునుగోడు ఎన్నికల అనంతరం అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సమ్మెను విరమించి విధుల్లో చేరారు. విఆర్‌ఎ జెఎసి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తిరిగి విధుల్లో చేర్చుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి విన్నవించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విఆర్‌ఎలు గ్రామాల్లో పార్టీలకతీతంగా విధులు నిర్వహించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో విధులను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎలు పిట్టల పాండు, బుచ్చయ్య, జంగయ్య, నరసింహ, పెద్దులు, రామస్వామి, లాలయ్య, వీరయ్య, వెంకటయ్య, యాదయ్య, నరసింహ, డిటి తారకరామన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఎంపిపి యలకా బిందు

**మునగాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ మాతృమూర్తి సుగుణమ్మ ఇటీవల మృతి చెందడంతో గురువారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి వేమూరి సత్యనారాయణను ఆయన నివాసంలో పరామర్శించారు. ముందుగా సుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుగుణమ్మ అకాల మరణం అత్యంత బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల వెంకట సైదులు, సత్యనారాయణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి ఇంట్లో భోజనం చేసిన కెటిఆర్

**మర్రిగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని శివన్న గూడెం గ్రామానికి చెందిన ఫ్లోరైడ్ భాదితుడు అంశాల స్వామి ఇంటిని గురువారం రాష్ట్ర ఐటి, పురపాల కశాఖ మంత్రి కెటిఆర్ మం త్రి జగదీష్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సందర్శిం చారు. మునుగోడు నియోజక వర్గ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా వచ్చిన ఆయన నామినేషన్ కార్యక్రమం పూర్తి అయిన తరువాత అంశాల స్వామి ఇంటికి వెళ్లి ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో అంశాలస్వామి పరిస్థితిని తెలుసుకుని ప్రభుత్వం తరపున డబుల్ బెడ్‌రూమ్ ఇంటి నిర్మాణం కోసం రూ.5.50 లక్షలు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కెటిఆర్ తెలిపారు. అదే విధంగా వ్యక్తిగతంగానూ ఆర్థిక సహాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన ఇంటి నిర్మాణానికి సంబంధించిన తన కార్యాలయం ద్వారా పర్యవేక్షణ చేయించి పూర్తి చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంశాలస్వామితో కలిసి మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిలు భోజనం చేశారు. అంశాలస్వామి కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## తరగతి గది పాఠ్య భోదన పరిశీలన

**నడిగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండలంలోని తెల్లబెల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట, ఎఖ్లాస్‌ఖాన్‌పేట తండా ప్రాథమిక పాఠశాలల్లో తరగతి గది పాఠ్య భోదనను గురువారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, నోడల్ ఆఫీసర్లు, రిసోర్స్‌పర్సన్స్ పరిశీలించారు. ఉపాధ్యాయులు భోదించే పాఠ్య ప్రణాళికను, భోదనను చూశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ శరత్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదులలో టిఎల్‌ఎంలను ఉపయోగించి పాఠ్యాంశాలను భోదించాలన్నారు. పాఠ్య పుస్తకాల్లో ఉన్న ముందు మాట, సూచనలు చదివి వాటి ప్రకారం భోదించాలన్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, గోపిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, కవిత, రాము, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు రోజుల్లో బిసిలదే రాజ్యాధికారం

**మర్రిగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



రాబోవు రోజుల్లో బిసిలదే రాజ్యాధికారమని గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ఖాయమని, తెలంగాణ రాష్ట్రంలోని బిసిలంతా ఏకం కావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గుమ్మకొండ కొండల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిసి స ంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. నేడు జరగనున్న అర్ధాంతర మునుగోడు ఉప ఎన్నికలు అగ్రవర్ణాలకు చివరి ఎన్నికలే అవుతాయన్నారు. మూడు ప్రధాన పార్టీలు సిండికేట్ అయి, బిసిలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం అగ్ర కులాల కపటానికి నిదర్శనమన్నారు. మునుగోడు 67 శాతం అనగా 1.57 లక్షలకు పైగా బిసిలు ఉన్నప్పటికీ ప్రాధాన్యత ఇవ్వకపోవడం వారు ఆడుతున్న నాటకానికి నిదర్శనమన్నారు. అక్రమార్జనతో మునుగోడు నియోజకవర్గ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికలు చివరి ఎన్నికలవుతాయని ఆయన అన్నారు. ఈసారి ఎన్నికల్లో భాగంగా బిసి సంఘం తరపున ఎవరూ కూడా పోటీలో లేరని, 2023 సాధారణ ఎన్నికల నాటికి రాష్ట్రంలోని 80 నియోజకవర్గాల్లో పోటీ చేసి 60కు పైగా స్థానాలను గెల్చుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బిసిలే రాజ్యాధికారం చేపట్టనున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందు కోసం ప్రతి ఒక్కరు బిసి నాయకులు నడుం బిగించి కృషి చేయాలని కోరారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కడపు ముత్యాలుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పగిళ్ల నారాయణ, వెంకటాచారి, గనం నర్సింహ కుర్మ, నర్సింహచారి, ఆదిమళ్ల శంకర్, వీరమళ్ల కార్తీక్‌గౌడ్, పానుగంటి విజయ్, బూడిద మల్లిఖార్జున్, మామిడి రాజుగౌడ్, మాదగోని గోపాల్‌గౌడ్, శ్యామ్, విక్రమ్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివస్, మణి మంజరి, ఈడిగ శ్రీనివాస్, నరేష్, ఆనగంటి కృష్ణ, గండిచెర్వు వెంకన్న, ఆంజనేయులు యాదవ్, కృష్ణ, మహేష్, పాలకూరి కిరణ్, పందుల యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోమాత విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**చిట్యాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త** గోమాత విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని గో సేవా సమితి తెలంగాణ ప్రాంత ప్రముఖ్ దిలీప్ సహాని కోరారు. తెలంగాణ ప్రాంత గో సేవా సమితి ఉమ్మడి ఆధ్వర్యంలో జిల్లా గో సేవ సమితి సమావేశం గురువారం పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత ప్రముఖ్ దిలీప్ సహాని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గోవుల సంరక్షణకు పాటుపడాలని, గో మాతకు నిత్యం పూజలు చేసినట్లయితే ఎంతో పుణ్యఫలంతో పాటు ఆరోగ్యవంతులు అవుతారన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు గోవు విశిష్టత గురించి వివరించాలని సూచించారు. గోవుల వలన వ్యవసాయం ఆరోగ్య సమస్యలను దూరం చేసుకునే మార్గాలు, వ్యవసాయం ఉపయోగాలను వారు వివరించారు. ఈ కారన్యక్రమంలో నల్లగొండ విభాగ్ ప్రచారఖ్‌గా నర్రా వెంకట శివకుమార్, తెలంగాణ సహ ప్రముఖ్ జగన్‌మోహన్, పిషాటి సత్తిరెడ్డి, ఎళ్ల అనంతరెడ్డి, వీరమల్ల లింగయ్య, ఉమ్మడి జిల్లా భాద్యులు పాల్గొన్నారు.

## విధుల్లో చేర్చుకోవాలని విఆర్‌ఎల వినతి

**నడిగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



విఆర్‌ఎల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి సమ్మెను విరమిపంజేసిన నేపథ్యంలో గురువారం మండలంలోని విఆర్‌ఎలు విధుల్లో చేర్చుకోవాలని తహసీల్దార్‌కు విన్నవించారు. 80 రోజుల పాటు సమస్యల పరిష్కారంలో భాగంగా సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలు మునుగోడు ఎన్నికల అనంతరం అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సమ్మెను విరమించి విధుల్లో చేరారు. విఆర్‌ఎ జెఎసి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తిరిగి విధుల్లో చేర్చుకోవాలని తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బండారు వెంకటేశ్వర్లు, నాగయ్య, సాయిలు, సామ్రాజ్యం, పల్లపు శ్రీనివాసరావు, నాగలక్ష్మి, నాగమ్మ, భద్రయ్య, వెంకయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సేన నాయకుడి పుట్టినరోజు వేడుకలు

**పెన్ పహాడ్ అక్టోబర్13 ప్రభాత వార్త:** 



రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలను మండల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థి సంఘం నాయకుడు తన వంతుగా విద్య రంగ సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పెద్ద ఎత్తున ఫ్రెండ్స్, ఆత్మీయుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి

**నాగారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** నాగారం మండల పరిధిలోని ఫణి గిరి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు తిగుళ్ల వెంకన్న (వందన వెంకన్న) (45)గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. పలువురు టిఆర్ఎస్ నాయకులు ఆయన కుటుంబాన్ని సందర్శించి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ప్రథమ మహాసభను విజయవంతం చేయాలి

**కడెం లింగయ్య**

**నాగారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఈనెల 16న నాగారం మండల కేంద్రంలో జరిగే తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రథమ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క గొల్ల కురుమకు డీడీలు లేకుండా ఐదు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్జే వినయ్, ఆవుల వెంకన్న, తండు శ్రీను, యాకయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల పోరాట స్పూర్తితో ముందుకు సాగాలి

**నాగారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** అమరుల పోరాట స్పూర్తితో ముందుకు సాగాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి స్టేజ్ వద్ద యానాల నేపాల్ రెడ్డి 42 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ నేపాల్ రెడ్డి, లింగయ్య ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ నేపాల్ రెడ్డి తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకుని విద్యార్థి దశలోనే విప్లవవీరుడు అయ్యాడని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు .ఆయన స్పూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, బొడ్డు శంకర్ పోల బోయిన కిరణ్, వేముల గణేష్, లింగయ్య, పి ట్టం సత్యం, సంపేట కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలి

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు**

**పెన్ పహాడ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వైన్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని వైన్ షాపుల లైసెన్స్ రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మధ్యాన్ని ఆదాయ వనరులుగా చూడడం మూలంగా మద్యం విక్రయదారులు సిండికేట్‌గా ఏర్పడి వైన్ షాపులలో ఎమ్మార్పీ ధరకు అమ్మాల్సిన మద్యం అధిక ధరలకు బెల్ట్ షాపులకు వేస్తూ ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైన్ షాపులలో బెల్ట్ షాపుల వారికి ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేసి, అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతుంటే అధికారులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఎంఆర్పి రేట్లకే మద్యం విక్రయించాల్సి ఉండగా క్వార్టర్ కి అదనంగా 15 నుండి 20 రూపాయల వరకు తీసుకుంటున్నారని తెలిపారు. గుడి , బడి , జనావాసాల్లో వైన్స్ షాపులు ఉండకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మద్యం షాపులు విచ్చలవిడిగా పెట్టడం మూలంగా మద్యానికి బానిసై అనేక కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాలపై సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని యెడల తమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.

## సమ్మె విరమించి విధుల్లోకి చేరిన వీఆర్ఏలు

**పెన్ పహాడ్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ వీఆర్ఏల కోరికలను అనుకూలంగా స్పందించడంతో నవంబర్ 7న వీఆర్ఏల సంఘం జెసి నాయకులతో చర్చిస్తామని హామీ ఇవ్వడంతో మండల కేంద్రంలో గత 80 రోజులుగా జరుగుతున్న వీఆర్ఏల నిరదిక సమ్మె విరమింప చేసి తిరిగి విధుల్లోకి చేరుతున్నట్లు వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు పటాన్ జాన్ పాషా మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దారు శేషగిరిరావు కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు మద్దెల మధుసూదన్, పటాన్ జాన్ పాషా ,మీసాల పద్మ నాగయ్య ,వెంకటయ్య ,వీరయ్య, రాములు, రామకృష్ణ ,యాదగిరి, భవాని పిచ్చమ్మ ,రాణి ,ఎల్లమ్మ, రాయి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

## బిసి గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ షకీన

**దేవరకొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



చదువుతోపాటు క్రీడాలు మానసికల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని బీసీ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ షకీన అన్నారు, గురువారం దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రిన్సిపాల్ రజితతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, క్రీడా స్పూర్తిని ప్రతి క్రీడాకారుడు ప్రదర్శించాలని, గెలిచేందుకు కృషి చేయాలన్నారు, ఆటల్లో నిబంధనలు పాటిస్తూ ఆడడమే క్రీడాకారుల లక్షణమన్నారు, ఓటమికి కుంగిపోవద్దని, గెలుపు అందరికీ లభించదని ఆమె చెప్పారు, అపజయం అనుభవాలను మించిన గురువులు లోకంలో ఎవ్వరు ఉండరని క్రీడాకారులకు ప్రేరణనిచ్చారు, అంతకుముందు ప్రిన్సిపాల్ రజిత పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు, అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు, ఈ క్రీడాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి నుంచి వచ్చిన 14 పాఠశాలలు 7 కళాశాలల క్రీడాకారులు ఆటల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు, ఈ పోటీలు మూడు రోజులపాటు జరగనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిత, నాగార్జునసాగర్ బీసీ గురుకుల ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఏటీపీ గోపాలకృష్ణ, గణేష్ ,వెంకటరమణ, రామయ్య, జ్యోతి బ్రహ్మం, విజయలక్ష్మి, సైదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## ఆర్థిక సహాయం అందజేత

**ఆలేరు టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదర్శ నగర్ లో కాంగ్రెస్ కార్యకర్త తునికి బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు గాయపడిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ , ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య వారి పరామర్శించి గురువారం న హార్థిక సహాయం అందజేశారు. , ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాస్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జైనుదిన్, ఎగ్గిడి యాదగిరి, ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్, జుకంటి సంపత్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, విక్రమ్, నవీన్, సోనీ, జావీద్, కంసాని వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడే నామినేషన్

**నల్లగొండఅర్బన్, అక్టోబర్13, ప్రభాతవార్త:** తెలంగాణ జన సమితి అభ్యర్థి పల్లె వినయ్ కుమార్ గౌడ్ ఈ నెల 14 న మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు నామినేషన్ వేయనున్నారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో వేలమంది ర్యాలీతో గా వచ్చి నామినేషన్ కేంద్రమైన చండూరు తాసిల్దార్ కార్యాలయం లో ఎలక్షన్ ఆఫీసర్ కు నామినేషన్ పత్రాలు సమర్పిస్తారనీ తెలిపినారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, టీజేఎస్ రాష్ట్ర నాయకులు, నల్లగొండ, యాదాద్రి బువనగిరి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. నియోజకవర్గం లోని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. తెలంగాణ ఆత్మగౌరవాణి వదిలేసిన కేసీఆర్ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమకారులందరూ ఏకమై బహుజన విద్యావేత్త పల్లె వినయ్ కుమార్ ను గెలిపించాలని పన్నాల గోపాల్ రెడ్డి కోరినారు.

## దేవాలయానికి విరాళం అందించడం అభినందనీయం

**పెన్ పహాడ్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



నూతనంగా నిర్మిస్తున్న దేవాలయానికి విరాళం అందించడం అబినందనియమని ఆలయ కమిటీ చైర్మన్ బొల్లక బొబ్బయ్య అన్నారు. మండల పరిధిలోని మాచారం గ్రామంలో నూతన నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నిర్మాణం కోసం మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి ఎల్లారెడ్డి–లీల దంపతులు రూ. 500,000లను విరాళంగా అందించగా వారిని ఆలయ కమిటీ తరుపున అభినందించి మాట్లాడారు, ఈ సందర్భంగా దాత ముదిరెడ్డి ఎల్లారెడ్డి లీల దంపతులు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నిర్మాణం కొరకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రజల అందరి సహకారం అవసరమని అన్నారు. గ్రామ సర్పంచ్ సైదమ్మ బొబ్బ య్య మాట్లాడుతూ ఎల్లారెడ్డి లీల దంపతులు భారీ విరాళం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కందిమల్ల యాదగిరి రెడ్డి, కందిమల్ల కరుణాకర్ రెడ్డి, బొల్లక సైదులు,బొల్లక వెంకన్న, పేరం జానకి రాములు, బొమ్మ కంటి లింగయ్య, కొండూరి నాగరాజు, వీరబోయిన సోమయ్య, వీరబోయిన సైదులు, పేరం అంతోని,బొల్లక దేవయ్య,బొల్లక సైదులు. పేరం మధు, తదితరులు పాల్గొన్నారు.

## చింతకింది వెంకటేష్‌కు ఘనంగా నివాళులు

**ఆలేరు టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**




ఆలేరు పట్టణ కేంద్రంలో చేనేత సహకార సంఘంలో ఆధ్వర్యంలో చింతకింది వెంకటేశ్వర్లు రెండవ వర్ధంతి వేడుకలు గురువారం చేనేత సంఘం కార్యదర్శి ఎలగందుల రామబుషీ అధ్యక్షతన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వక్తలు చేనేత కళాకారుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం తను చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ మోరిగాడి మాధవి వెంకటేష్, పుట్ట మల్లేష్ చింతకింది మురళి, బేతి రాములు, కౌన్సిలర్ ఆడేపు బాలస్వామి, బింగి రవి, చింతకింది కవిత మాజీ ఎంపిటిసి గుజ్జ అశోక్, రేగోటి వెంకటేశం, అంకం మల్లేశం, గుజ్జ పద్మ రచ్చ సత్యనారాయణ, క్రరే ఎల్లయ్య, చింతకింది రామానుజం దాసి శంకర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పద్మశ్రీ సుదర్శన్, బేతి సత్యనారాయణ ,చిట్టి మిల్ల కృష్ణ, పసునూరి యాదగిరి, బింగి శ్రీనివాస్, బేటి వెంకటేష్, చింతగింది గిరిప్రసాద్ బేతి ఆంజనేయులు, చింతకింది రంగ చింతకింది నరసింహులు, వార్డ్ నెంబర్ సత్యనారాయణ, మదూరి యాదగిరి, పామ్ మార్కండేయ బేతి శీను, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి మధుసూదనాచారి కృషి

**సూర్యాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూధనాచారి జన్మదిన వేడుకలను జిల్లా టీంబర్ డిపో అసోసియేషన్ అధ్యక్షులు సలేంద్ర చారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డు లో బారి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ మధుసూదనాచారి తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించిన నాటి నుంచి ఎన్నో పదవులు అలంకరించి అన్నిటికీ పూర్తిస్థాయిలో న్యాయం చేశాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నాడని అన్నారు. ఆయన పదికాలాల పాటు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ భాస్కరాచారి, రంగు దిలీప్ కుమార్, కటకం సైదా చారి, మేడారపు బ్రహ్మచారి, ఉపేందర్, రవి, జానకిరామ చారి, విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు మదూరి బ్రహ్మ చారి, సబ్యులు సొడోజు సాంబాచారి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

**రామన్నపేట, అక్టోబరు13 ప్రభాతవార్త**

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నిరుపేద బండ్ల జంగయ్య (38) అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆయన అంత్యక్రియల కోసం గ్రామ సర్పంచి ఎడ్ల మహేంధర్‌రెడ్డి 5000, ఎం.పి.టీ.సి తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి 5000 రూపాయల చొప్పున ఇద్దరు కలిసి గురువారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడానికి తాము నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆరెస్ గ్రామశాఖ అద్యక్షులు ఎడ్ల సురెందర్‌రెడ్డి, వార్డుసభ్యులు నకిరెకంటి ఎల్లయ్య, ఎడ్ల నరెందర్‌రెడ్డి, కర్రె రమేష్, గోధుమల సోమప్ప, పినికేశి గోపాల్‌రెడ్డి, కట్ట కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సభలను జయప్రదం చేయండి

**రామన్నపేట, అక్టోబరు13 ప్రభాతవార్త**

ఈ నెల 19న యాదగిరిగుట్టలో జరిగే కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులి భిక్షం, సంఘం మండల అద్యక్షులు ఎర్ర రవీందర్‌లు పిలుపునిచ్చారు. గురువారం సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడుతూ కల్లుగీత వృత్తిపై ఆదారపడి జీవిస్తున్న గీతాకార్మికుల గీతన్నబంధు ప్రకటించి పదిలక్షల రూపాయలు ఆర్ధిక సహాయం అందిస్తూ వృత్తి పరంగా అవసరమయ్యే విధంగా ద్విచక్ర వాహనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీ గ్రామానికి గీతన్నలకు 5ఎకరాల భూమిని కెటాయించి కమ్యూనిటీ హాలు నిర్మించాలని, బడ్జెట్‌లో 5000 కోట్ల రూపాయలను కెటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కమిటీ సభ్యులు పబ్బు శేఖర్, పబ్బు బిక్షం, గడ్డమీది సత్తయ్య, మునుకుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన యువకునికి ఆర్థిక సహాయం

**చింతపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త**



యాచారం మండలం గడ్డమల్లయ్యగూడెం గ్రామానికి చెందిన ఇ.రాము గత కొద్దిరోజుల క్రితం రోడ్డుపై వాకింగ్ చేసేందుకు వెళుతుండగా వెనుకవైపు నుండి మోటార్ బైక్‌తో రామును ఢీ కొట్టడంతో ఆ యువకునికి కుడి కాలు విరిగింది. దీంతో విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు రూ.10 వేల ఆర్థిక సహాయాని న్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అతనిని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తు మాట్లాడుతూ మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని, మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి మండలల్లోనే కాకుండా రంగారెడ్డి జిల్లా యాచారం, మాడ్గుల తదితర మండలాల్లో కూడా స్వచ్ఛందసేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్, పాపయ్య, లక్ష్మణ్, రాజు, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 3వ సభలు ఈ నెల 19న యాదగిరిగుట్టలో చేపట్టే గీత కార్మికుల బారీ ప్రదర్శన, సింహ గర్జన బహిరంగ సభ పోస్టర్‌ను గురువారం పురపాలక కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాటూరి బాల్‌రాజ్, భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిపై ఆదారపడిన కార్మికులకు గీతన్న బందు ప్రకటించి కార్మికుడికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించాలని, సొసైటీలకు భూమి కేటాయించాలని కల్లుకు మార్కెట్ ధర కలి ్పంచాలని తాటి, నీర, ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నారు. గీతా కార్మికులకు రూ.5000 చొప్పున పెన్షన్ అందించాలని రూ.10లకు ఎక్సిగ్రేషియా పెంచాలన్నారు. సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కల్లుతీగ సొసైటీ అధ్యక్షులు తంతరపల్లి వెంకటేష్, మాజి అధ్యక్షులు బండి యాదగిరి, కండె యాదయ్య, చెరుకు అంజయ్య, బింగి సత్యనారాయణ, గడ్డం బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ధరణి లోపాలను సవరించి భూ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాల్‌రాజ్ అన్నారు. గురువారం పురపాలక కేంద్రంలోని పెద్దన్న భవనంలో గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన రైతు సంఘం ద్వితీయ మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ రిపోర్టులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల ఆదాయం రెట్టి ంపు చేస్తామని చెప్పిన ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎరువులు, పురుగు మందులపై సబ్సిడీని ఎత్తివేసి రైతు వ్యతిరేక విధానాలకు పాల్పండుతుందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, రైతుల రుణమాఫిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర మాజి నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, అందెల జ్యోతి, పురుశోత్తంరెడ్డి, లింగస్వామి, బిక్షపతి, రాంచంద్రం, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సచ్చేవరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతా : ఎంపి

**గుండాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



నాకు మంత్రి పధవి, ముఖ్యమంత్రి పధవి కావాలని అడగలేదు, కేవలం నేడు అడిగింది పార్టీ పధవేనని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం గుండాల మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేను సచ్చేవరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని మరోమారు పునరుద్ఘాటించారు. అందరూ ఐక్యమత్యంతో ఉండి గ్రామ స్థాయి నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ స్థాయిలో కాంగ్రెస్ జెండాలు ఎగురవేసేలా ప్రతీ కార్యకర్త అహర్నిషలు కృషి చేయాలన్నారు. తన మంత్రి పధవిని గడ్డిపరకతో సమానమని రాజినామ చేసి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తోడ్పడ్డానన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, పిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, మాజి ఎంపిపి, జెడ్పిటిసిలు ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, కోలుకొండ యాదగిరి, పోడూరి విశాలాక్ష్మి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరి గౌడ్, నాయకులు యాస లక్ష్మారెడ్డి, తండ మంగమ్మ, పి.యాదలక్ష్మి, ఏలూరి రాంరెడ్డి, కుమ్మరికుంట్ల రాజారత్నం, కొర్న నరేష్, పొన్నగాని నారాయణ, సంగి అలివేలు వెంకటాద్రి, కెమిడి అనిత రవికుమార్, అశోక్, శ్రీశైలం, బాల్‌రాజ్, వెల్లంకి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బారీ చేరికలు

**గుండాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సారద్యంలో మాజి జెడ్పిటిసి కోలుకొండ యాదగిరితో పాటు వివిద గ్రామాల నుండి వివిద పార్టీల నుంచి బారీ సంఖ్యలో ఆయా పార్టీల్లో రాజినామ చేసి కాంగ్రెస్‌లో చేరారు. బిజెపి నుండి బొడ్డు లింగస్వామితో పాటు అనంతారం, మరిపడిగ, పెద్దపడిశాల, వస్తాకొండూర్, బండకొత్తపల్లి, సుద్దాల, అనంతారం, వెల్మజాల, రామారం, గంగాపురం, నూనెగూడెం తదితర గ్రామాల నుండి బారీ సంఖ్యలో ఎంపి వెంకట్‌రెడ్డి సారద్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువ వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, పిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి, నాయకులు ద్యాప కృష్ణారెడ్డి, కోలుకొండ యాదగిరి, కుమ్మరికుంట్ల రాజారత్నం, ఏలూరి రాంరెడ్డి, సంగి అలివేలు వెంకటాద్రి తదితరులు పాల్గొనగా అంతకు ముందు నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాన్వాయికి బారీ ర్యాలీతో వెళ్లి స్వాగతం పలికారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**గరిడేపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త**



గరిడేపల్లి మండలపరిధిలోని ఎలీ ్బనగర్ గ్రామ శివారులో ఉన్న జాన్‌పాడ్ మేజర్ కాలువలో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎల్బీనగర్ శివారులో ఉన్న జాన్‌పాడ్ మేజర్ కాలువలో ఒక యువకుడి మృతదేహ ం కొట్టుకు వస్తుండగా గ్రామస్థులు చూసి మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారమందిం చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చనిపోయిన యువకునికి సుమారు 40సంవత్సరాల వయసు ఉంటుంది. చనిపోయిన యువకునికి రెండు చేతులు, రెండు కాళ్లు కట్టివేసి ఉన్నాయి. సంచిలో పెట్టి మరో బోణసంచితో తలవైపు భాగాన్ని మూసి ఉంచి కాలువలో పడవేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. తలవైపు భాగంలో ఉన ్న గోణసంచి పక్కకు పోవడంతో మృతదేహం నీళ్లలో తేలియాడుతూ కొట్టుకు రావడంతో ఎల్బీ ్బ నగర్ గ్రామస్థుల కంట పడింది. కట్టివేసి గోణెసంచిలో పెట్టిన తీరు చూస్తే ఎవరైనా యువకునికి హత్య చేసి ఇలా చేశారా అనే అనుమానం తలెత్తుతుంది. యువకుడి మృతదేహాన్ని పోలీసులు హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారని తెలిపారు. ఇప ్పటి వరకు చనిపోయిన యువకుడికి సంబంధించిన ఎలాంటి వివరాలు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు.

## స్వయంభు శివలింగమును దర్శించుకున్న న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీదేవి

**మేళ్ళచెరువు అక్టోబర్ 13 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివలింగమును గురువారం సంకష్ట హరచతుర్థి సందర్భంగా రంగారెడ్డి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్‌శ్రీదేవి దర్శించుకున్నారు. గోత్ర నామాలతో అభిషేకములు జరిపించుకున్నారు. ఆలయ మరా ్యదలతో చైర్మన్ శ్రీదేవిని ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కమతం సత్యనారాయణ, కార్యనిర్వాహణఅధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు తొలగించడం అన్యాయం

**దామరచర్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త**

పేదవారి కోసం ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్లను వివిధ కారణాలతో తొలగించడం అన్యాయమని ఎంపిటిసిల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి అన్నారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువుల కోసం ప్రభుత్వం ప్రకటించిన ఆసరా పింఛన్లను 2008 సమగ్ర సర్వే కారణాలతో తొలగించడం అనా ్యయమన్నారు.సమగ్ర సర్వే తర్వాత కరోనాలాంటి విపత ్కర పరిస్థితులతో ప్రజలు ఆర్థిక ంగా చితికి పోయారని అన్నారు. ఒకే ఇంటిలో రెండు పింఛన్లు ఇవ్వచ్చొంటూ ప్రభుత్వం జివో జారీ చేసినప్పటికీ ఆ కారణంతో కూడా పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలంటూ జిల్లా డిఆర్‌డిఏ పిడి కాళింగినికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.